# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : నవంబరు 22, 2016.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : కూనవరం మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ...**

**ఆర్యా!**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో 11.11.2016 నుండి 16.11.2016 వరకు కూనవరం మండలంలోని 52 గ్రామాల్లో 130 కిలోమీటర్లు పాదయాత్ర జరిగింది. ఈ మండలంలోని 56 గ్రామాలకు గానూ 48 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. మండలంలోని 13 వేల ఎకరాలు సాగుభూమి మునిగిపోతుంది. ప్రజలు ముంపు సమస్య, నష్టపరిహారం సమస్య ఎదుర్కొంటున్నారు. రక్షిత మంచినీరు, వైద్య సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు. అనేక గ్రామాల్లో రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల సమస్యలు తీవ్రంగా వున్నాయి. పాదయాత్రలో మా దృష్టికి వచ్చిన సమస్యలను మీకు తెలియజేస్తున్నాము. వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

ముంపు మండలాలేనని, ఎలాగో మునిగిపోయేవేగదా అని సంవత్సరాల తరబడి మంచినీరు సరఫరాగానీ చెరువుల గండ్లు పూడ్చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. పునరావాసం కల్పించే వరకు ఈ గ్రామాల ప్రజలు సమస్యల మధ్య జీవించాలనటం సరైనది కాదు. పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించేవరకు ఈ గ్రామాలన్నింటిలో అన్ని రకాల పౌర సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యత. అందువల్ల ఈ దిగువ సమస్యలు పరిష్కారానికి తక్షణం కృషిచేయవలసిందిగా కోరుతున్నాను.

**(1)** ముంపునకు గురయ్యే సాగుభూమికి గతంలో (2006-07) ఎకరాకు 1.15లక్షలనుండి 1.35లక్షలవరకు చెల్లించారు. 6.25ఎకరాలలోపు భూమి ఉన్న గిరిజనులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు. భూమిసేకరించి 10 సంవత్సరాలు దాటినందున 2013 చట్ట ప్రకారం గతంలో పరిహారం చెల్లించినవారికి కూడా ప్రస్తుత రేటు ప్రకారం చెల్లించాలి. పట్టిసీమ తరహాలో పరిహారం రేటు నిర్ణయించాలి. పోడు భూములు ఇతర పట్టాలు లేని భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం చెల్లించాలి.

**(2)** శబరినది తీరంలో, గోదావరితీరంలో 35 గ్రామాలకు మంచినీరందించే కూనవరంలోని ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకాలు గత రెండు సంవత్సరాలనుండి పనిచేయడంలేదు. అవసరమైన నిధులు కేటాయించి రిపేర్లు చేయించాలి.

**(3)** మండలంలో సాగునీరందించే 12 లిఫ్టుల్లో 8 లిఫ్టులు గత 4 సంవత్సరాలనుండి పనిజేయడంలేదు. మునిగిపోయే ప్రాంతమని వీటికి మరమత్తులు చేయలేదు. ఇప్పుడయినా వెంటనే చేయాలి.

**(4)** మండలంలో 2వేల ఎకరాల పోడు భూములు సాగుచేసుకుంటున్న 350 మంది రైతులు హక్కు పత్రాలకోసం అర్జీలు పెట్టారు. సర్వే జరిగినా ఇప్పటివరకు పత్రాలు ఇవ్వలేదు. వాటిని తక్షణం ఇవ్వాలి.

..... రెండవ పేజీ

(5) మళ్ళూరు, అబిచర్ల, పైదిగూడెం, చిన్న ఆర్కూరు, వళ్ళూరు, అయ్యవారిగూడెం, పోట్లవాయిగూడెం, పోచారం కాలనీ మరియు గుండువారి గూడెం వివిఎస్, జెఎఫ్ఎం రైతులు సాగుజేస్తున్న 1500 ఎకరాల్లో పంట చేతికి వచ్చింది. 4 సంవత్సరాలనుండి పంట సొమ్ము అంతా ఫారెస్టు డిపార్ట్‌మెంటువారే తీసుకుంటున్నారు. రైతులకివ్వాల్సిన వాటా తక్షణం ఇప్పించాలి.

(6) కూటూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో 54 గ్రామాలు, 9 సబ్‌సెంటర్లు వున్నాయి. వీటి నిర్వహణకు ప్రతి సంవత్సరం ఇచ్చే 10వేల రూపాయలు సానిటేషన్ నిధి గత రెండు సంవత్సరాలుగా ఇవ్వడం లేదు. తక్షణం విడుదల చేయాలి.

(7) ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గైనకాలజిస్టు, పిల్లల డాక్టర్లు లేరు. ఉన్న కాంట్రాక్టు డాక్టరుకు ఇతర సిబ్బందికి గత 5 నెలలుగా జీతతాలు ఇవ్వలేదు. ఖాళీ పోస్టులను భర్తీ చేసి వెంటనే జీతాలు విడుదల చేయాలి.

(8) కూనవరం ఏరియా ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం లేకపోవడంతో రోగులతోపాటు కాన్పులకు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. డాక్టరు, స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. వెంటనే నియమించాలి.

(9) నర్సింగపేట, రాపాక ఆశ్రమ పాఠశాలు మరియు కోతులగుట్ట ఏపిఆర్ జూనియర్ కాలేజీ, హైస్కూలులో మినరల్ వాటర్ ప్లాంట్లు రిపేరు చేయాలి.

(10) పై పాఠశాలల్లో విద్యార్థులకు పెండింగ్‌లో వున్న 3 నెలల కాస్మోటిక్ ఛార్జీలు వెంటనే విడుదల చేయాలి.

(11) కూనవరం మండలం పాఠశాలల్లో అదనంగా మరుగుదొడ్లు నిర్మించాలి.

(12) వివిధ పాఠశాలల్లో ఖాళీగా వున్న టీచర్, ఇతర సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలి.

(13) ముంపుకు సంబందించి బొజ్జరాయిగూడెం గ్రామ సర్వేలో లోపాలు వున్నందున కొత్తగా సర్వే నిర్వహించాలి.

(14) చిన్న ఆర్కూర్ పంచాయతీ పరిధిలో నిర్మించిన 220 మరుగుదొడ్లకు పెండింగు నిధులు రూ. 20 వేలు చెల్లించాలి. ఇతర గ్రామాల ప్రజలకు మరుగుదొడ్లు మంజూరు చేయాలి.

(15) జూన్‌లో కురిసిన వర్షాలకు గండి కొత్తగూడెం, టేకులొద్ది గ్రామాల రోడ్లు కొట్టుకుపోయాయి. వెంటనే మరమ్మతులు చేయాలి.

(16) అధిక వర్షాలకు మళ్ళూరు, రేపాక, పెద ఆర్కూర్, గండికొత్తగూడెం, భగవాన్‌పురం, టేకులుద్ది, రేగులపాడు, అబిచర్ల, కుళ్ళపాడు, గూగుట్ట, నర్సింగపేట, చిన్న ఆర్కూరు గ్రామాల్లోని ఐటిడిఎ చెరువులు గండ్లు పడ్డాయి. వీటికి వెంటనే రిపేర్లు చేయాలి. సీతారం పురంలోని రాళ్ళ వాగుపై, రేపాక కాలనీ, భగవాన్ పురం చిన్న ఆర్కూర్ వాగులపై నాలుగు సంవత్సరాల క్రింతం శాంక్షన్ అయిన చెక్‌డ్యామ్‌లు వెంటనే నిర్మించాలి.

***అభివందనములతో...***

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి